క్లుప్తంగా

నేడు డయల్ యువర్ డీఎం

ఖమ్మంమయూరిసెంటర్: ఆర్టీసీ ఖమ్మం డిపో పరిధిలో శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ దినేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలో బస్సులకు సంబంధించి సూచనలు, సలహాలు లేదా ఏవైనా సమస్యలను 9959225958 నంబర్‌కు డయల్ చేసి తెలియజేయాలని సూచించారు.

రేపు 'నెలనెలా వెన్నెల'

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఈనెల 16న ఆదివారం సాయంత్రం 6గంటలకు నెలనెలా వెన్నెల 92వ కార్యక్రమం జరగనుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ బాధ్యులు 'స్వేచ్ఛ' నాటికతో పాటు భరత నాట్యం ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. కళాకారులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సన్మానం



శ్రీనివాసరావును సత్కరిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావును మాదిగ సంఘాల నాయకులు అభినందించారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్, మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టే గురుమూర్తి, తెలంగాణ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు లంకా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. నాయకులు పడిశాల వెంకన్న, టీఎంహెచ్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నెపాక గురుమూర్తి, నగర కన్వీనర్ సగ్గుర్తి వంశీ, నాయకులు నంద్రు వెంకన్న, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

కామేపల్లి: మండలంలోని పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దనియాకుల వీరయ్య, అంబడిపూడి వెంకటేశ్వరరావు, గుగులోత్ రాక్రియా ఇటీవల మృతి చెందగా శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, మద్దినేని రమేశ్ బాబు, పీఏసీఎస్ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, నాయకులు గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య, దొడ్డ వేణు, ధరావత్ అనురాధ, చల్ల మల్లయ్య, దిండుగల శబరీనాథ్, తోటకూరి భద్రయ్య, దేవండ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కోర్టు
వినోద	ఛావా
సాయిరాం	రాక్షస
ఆదిత్య	రిటర్న్ ఆఫ్ ద డ్రాగన్, ది బ్రాబా
శ్రీనివాస	ఆఫీసర్ ఆన్ డ్యూటీ, తండేల్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	18	బచ్చలికూర	4
వంకాయ	34		20
బెండకాయ	38	పాలకూర	4
పచ్చిమిర్చి	28		20
కాకర	48	చుక్కకూర	4
బీర	54		20
దొండ	44	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	84	గోంగూర	3
గోరుచిక్కుడు	48		20
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	35		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	58		25
క్యారెట్	28	పుదీన	1
క్యాప్సికం	48		20
బీట్‌రూట్	24	-ఖమ్మం వ్యవసాయం	

రంగులే..





అంగరంగ వైభవంగా హోలీ

- కాముని దహనంతో సంబురాలు ప్రారంభం
- భిన్న ఆచారాలతో వేడుకలు
- రంగుల్లో మునిగితేలి.. కేరింతలతో నృత్యాలు

హోలీ వేడుకలను శుక్రవారం సంబురంగా జరుపుకున్నారు. భిన్న మతాలు, కులాల వారు వారి వారి సంప్రదాయ పద్ధతుల్లో ఈ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. గురువారం అర్ధరాత్రి నుంచి వేడుకలను ప్రారంభించి రహదారులపై, కూడళ్లల్లో కామదహనం చేశారు. గిరిజన తండాల్లో లంబాడీలు కూడలిలోకి చేరి కోలాటాలు, పాటలు పాడుతూ ఆడిపాడారు. మరాఠాలు తమ సంప్రదాయ పద్ధతుల్లో దాండియా నృత్యాలతో పండుగను జరుపుకున్నారు. అదేవిధంగా చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగితేలారు. డీజే పాటలు, డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ఆనందంగా హోలీని జరుపుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



హోలీ వేడుకల్లో రంగులు చల్లుకుంటూ నృత్యం చేస్తున్న యువత



ఖమ్మం మయూరిసెంటర్: నగరంలోని ఎస్సీ బాలికల కళాశాలల వసతిగృహం(బి)లో..



రెయిన్ డ్యాన్స్ చేస్తూ..



తీన్మార్ చప్పుళ్లు..



ఖమ్మం సహకారనగర్: రంగులతో చిన్నారులు..



నేలకొండపల్లిలో..



కూసుమంచి: నేలపట్లలో మహిళల సందడి..



ఖమ్మంరూరల్: చిన్నారులు..



యువతుల సందడి..





ఖమ్మం అర్బన్/ రఘునాథపాలెం: రంగుపూస్తున్న చిన్నారి, చింతగుర్తిలో హోలీ సంబురాలు



కామేపల్లిలో..



తిరుమలాయపాలెం: పాతర్లపాడులో..



వీడీవోస్ కాలనీలో మార్వాడీలు..

ప్రభుత్వం దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలు



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి, నాయకులు

ఖమ్మం సహకారనగర్: ఇటీవల స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతుల సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని టీపీసీసీ అధికార ప్రతినిధి, పీఆర్‌టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్లను శుక్రవారం ఖమ్మంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలు వేయి మందికి ఉద్యోగోన్నతులు ఇప్పించిన ఘనత తమదేనని, మిగతా వారి సమస్యల పరిష్కారానికి పాటుపడతామన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్, గిరిజన ఉపాధ్యాయ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు భద్రునాయక్, మద్దెల వీరస్వామి, ముకర రాంబాబు, వివేక్, నాగేశ్వరరావు, అనిల్‌కుమార్, ముత్తినేని సురేష్, శ్రావణ్‌రెడ్డి, దుబ్బాకుల శ్రీనివాస్, చంద్రశేఖర్, శ్రీనివాసరావు ఉన్నారు.

వైభవంగా తిరుపతమ్మ తల్లి కల్యాణం



కూసుమంచిలో..



ఖమ్మంరూరల్: ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

కూసుమంచి: ధర్మాతండా వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం స్వామి వార్ల కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు జర్పుల భీక్షం, ధర్మా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ భాద్యులు లచ్చిరాం, వీరన్న, భద్రూ, వీరయ్య, పీక్యా తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: మండలంలోని గుదిమళ్లలో తిరుపతమ్మతల్లి, గోపయ్యస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివార్లను దర్శించుకున్నారు. అనంతరం స్వామి వార్లను ఊరేగించారు.

అమరుల ఆశయ సాధనకు కృషి

తిరుమలాయపాలెం: అమరుల ఆశయ సాధనకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి శ్రీను అన్నారు. శుక్రవారం మండలంలోని జూపెడ గ్రామంలో దోనేపల్లి వెంకన్న వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగేశ్వరరావు, వీరన్న, రమేష్, వెంకన్న,ఉపేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వినయ్, గురవయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

బుచ్చయ్యకు నివాళి..

రజాకార్లను ఎదిరించి పోరాడిన పుసులూరి బుచ్చయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య అన్నారు. మండలంలోని తెట్టెలపాడులో బుచ్చయ్య వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుసులూరి నరేందర్, సుడిగాలి కిషన్‌రావు, వెంకటేశ్వరరావు, బండెల వెంకయ్య, నాగేశ్వరరావు, తిమ్మిడి హనుమంతరావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అంకమ్మ జాతర ప్రారంభం



నేలకొండపల్లి: నృత్యం చేస్తున్న యువకులు



ఖమ్మంఅర్బన్: పూజలు చేస్తున్న మేయర్ నీరజ కార్పొరేటర్లు

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాధారం గ్రామంలో శ్రీ అంకమ్మ జాతర శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. తొలిరోజు జల బిందెల కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధల నడుమ అంకమ్మ మాలధారుల ఇరుముళ్లు అమ్మవారి నిధికి ఎక్కుట కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో యువత, చిన్నారులు నృత్యాలు చేస్తూ దేవాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవూరి శ్రీనివాస రెడ్డి, కనమర్లపూడి రాము, తుమ్మా ధనమూర్తి, ఆకుల వెంకటేశ్వర్లు, ఆకుల మల్లేష్, అమరగాని యల్లయ్య, తిరుమలరెడ్డి, గుంజి రవి పాల్గొన్నారు.

ఖమ్మంఅర్బన్: నగరంలోని కైకొండాయిగూడెం క్రాస్ రోడ్డులోని శ్రీ అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మ అమ్మవార్ల దేవాలయంలో శుక్రవారం జాతర వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 16 వరకు ఉత్సవాలు జరుగుతాయని దేవాలయ కమిటీ బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు దండా జ్యోతి రెడ్డి (అయ్యప్ప రెడ్డి) మలీదు వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ చైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచగతిని మార్చిన కార్ల్‌మార్క్స్

ఖమ్మంమయూరిసెంటర్: ప్రపంచగతిని మార్చిన మార్క్సిస్టు, మేధావి కార్ల్‌మార్క్స్ అని సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. ప్రపంచంలోని సమస్యలకు పరిష్కారం చూపగలిగిన ఏకైక సిద్ధాంతం మార్క్సిజం మాత్రమేనన్నారు. ఈ మేరకు మార్క్స్ వర్ధంతి సందర్భంగా సీపీఐ కార్యాలయంలో శుక్రవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, రావి శివరామకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మీనారాయణ, తాటి నిర్మల, మందా వెంకటేశ్వర్లు, పోటు పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మార్క్స్ ఆశయ సాధనకు కృషి..

ఖమ్మం మామిళ్లగూడెం: కార్ల్‌మార్క్స్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. మార్క్స్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సీపీఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో కారల్ మార్క్స్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, జిల్లా కమిటి సభ్యులు మెరుగు సత్యనారాయణ, నవీన్‌రెడ్డి, మెరుగు రమణ, ఆర్.ప్రకాష్, బండారు యాకయ్య, రమేష్, బోడపట్ల రవీందర్, భూక్యా శ్రీనివాస్, సదానందం, నామా లక్ష్మినారాయణ, విప్లవ్ కుమార్, పుల్లారావు, పగడాల నాగేశ్వరరావు, వీరారెడ్డి ఉన్నారు.



ఖమ్మంమయూరిసెంటర్: నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



ఖమ్మం మామిళ్లగూడెం: సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో..

మార్క్స్ సిద్ధాంత పోరాటంతో సాగుదాం..

కార్ల్‌మార్క్స్ సిద్ధాంత పోరాటంతో ముందుకు సాగాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. ఈ మేరకు ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో మార్క్స్ వర్ధంతి సందర్భంగా మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఆవుల అశోక్, సీవై పుల్లయ్య, సిహెచ్ శిరోమణి, ఝాన్సీ, శ్రీనివాస్, ఆజాద్, వెంకటేష్, లక్ష్మణ్, అశోక్, యశ్వంత్, ప్రసాద్, చిలకల నరసింహారావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఎం ఆధ్వర్యంలో..

స్తంభాద్రి బ్యాంకుకు ఐఎస్ఓ సర్టిఫికెట్



చినజీయర్ స్వామి చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకుంటున్న రామారావు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మంలోని స్తంభాద్రి బ్యాంకుకు ఇటీవల ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించింది. ఈమేరకు శుక్రవారం చిన జీయర్ స్వామి చేతుల మీదుగా బ్యాంకు చైర్మన్ ఎర్నేని రామారావు సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా చినజీయర్ స్వామి మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధి సాధించడమే ఇంకా ఎక్కువ మందికి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

కొనసాగుతున్న దీక్షలు



దీక్షలో నాయకులు..

తిరుమలాయపాలెం: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత చేయకుండా ఉద్యోగాల ఫలితాలను విడుదల చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ దీక్ష శుక్రవారం నాటికి ఐదోరోజుకు చేరుకుంది. హోలీ పండుగ కావడంతో దీక్షా శిబిరంలోనే వేడుకలు నిర్వహించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి గ్రూప్1, గ్రూప్ 2,గ్రూప్ 3 ఫలితాలను తక్షణమే విరమించుకుని వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే నియామకాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. గోవింద సురేష్, టేకుమట్ల వీరభద్రం, కన్నెగంటి నాగయ్య, మల్లయ్య, కన్నెగంటి కళింగం పాల్గొన్నారు.

అన్యాయం జరిగితే ఏకమై పోరాడాలి

ఖమ్మం మామిళ్లగూడెం: స్త్రీ లేనిదే జననం లేదని.. స్త్రీ అంటే ఒక మహాశక్తని.. స్త్రీలకు ఏ అన్యాయం జరిగినా అందరూ ఏకమై పోరాడాలని జీఆర్‌పీఎస్ సీఐ అంజలి కోరారు. రామకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ దొడ్డా అరుణ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేసి మాట్లాడారు. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, భాజిని వీరయ్య, రామకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ సెక్రటరీ దొడ్డ భవాని, ట్రెజరర్ సోయం శైలజ, సింగర్ కొమరం సాంజిత, పడిగా హైమావతి, కనితి, భవాని, విజయ, గొగ్గుల నీలిమ, ప్రొఫెసర్ నరసమ్మ, డాక్టర్ సూరమ్మ, కుర్సం సీతారాములు, అరుణ్, చంద్రయ్య, వజ్రామారావు, పెనక స్వామి, దొడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంజలి

మురుగు వాసనతో తిప్పలు



వ్యర్థాలతో నిండిపోయిన డ్రెయినేజీ

- త్రీటౌన్‌లో శుభ్రం చేయని డ్రెయినేజీలు
- పట్టించుకోని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో పారిశుద్ధ్యంను మెరుగుపరిచేందుకు మేయర్, కమిషనర్ ప్రత్యేక చొరవ చూపుతూ డ్రెయినేజీలు, ఖాళీ స్థలాలను శుభ్రం చేయిస్తున్నారు. కానీ త్రీటౌన్‌లోని పలు ప్రాంతాల్లో మాత్రం అధికారుల లక్ష్యం నెరవేరడం లేదనే విమర్శలు ఉన్నాయి. శానిటరీ ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణ లేకపోవడం, జవాన్‌ల నిర్లక్ష్యంతో నెలల తరబడి శుభ్రం చేయకుండా ఉన్న డ్రెయినేజీలు దర్శనమిస్తున్నాయి. మురుగువాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా ఎస్సై, జవాన్‌లు ఆ దిక్కున చూసిన పాపాన లేదని స్థానికులు వాపోతున్నారు. ఇక ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేస్తున్నా చూసి చూడనట్లు సిబ్బంది వ్యవహరిస్తున్నారని, రోజూ చెత్త సేకరణ సక్రమంగా జరిపితే ఖాళీ స్థలాల్లో చెత్త వేసే వారు ఎందుకు ఉంటారని ప్రశ్నిస్తున్నారు. త్రీటౌన్‌లో పారిశుద్ధ్యాన్ని అధికారులు, పాలకులు, సిబ్బంది గాలికొదిలేశారనే విమర్శలు చేస్తున్నారు.

మురుగు వాసనతో..

త్రీటౌన్ ప్రాంతంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ సమీపంలో డ్రెయినేజీని నెలల తరబడి శుభ్రం చేయకపోవడంతో మురుగుడు వాసన వస్తోంది. దీంతో దుర్వాసన తట్టుకోలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. ప్రధాన రహదారి వెంట ఉన్న డ్రెయినేజీలో మురుగు పేరుకపోయినా సిబ్బంది శుభ్రం చేయట్లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా డ్రెయినేజీలు శుభ్రం చేయాలని కోరుతున్నారు.